# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.07-08-2021 శనివారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 05-08-2021. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/29- ది.28-06-2021న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/30- విజయవాడ నగరపాలక సంస్థ, ప్రస్తుతం ఉన్న వెహికల్ డిపో కార్యాలయమునకు ఇటీవల వార్డ్ సదుపాయాల కార్యదర్శులు, వార్డ్ పారిశుద్ధ్యం మరియు పర్యావరణ కార్యదర్శి వాహన డిపోలో పని చేయడానికి కేటాయించారు. ఈ కోవిడ్ పరిస్థితిలో ఉన్న నాలుగు గదులలో సిబ్బందితో పని చేయడం కష్టంగా ఉన్నది మరియు పాత ఫైల్స్ భద్రపరుచుటకు గాను విడిగా రికార్డు గది లేదు.

ప్రస్తుతం ఉన్న వెహికల్ డిపో కార్యాలయానికి మొదటి అంతస్తును నిర్మించాలని ఉన్నత అధికారులు ఆదేశించినారు. అధికారుల ఆదేశాల మేరకు "విజయవాడ నగరపాలక సంస్థ, వెహికల్ డిపో కార్యాలయంలో మొదటి అంతస్తు నిర్మాణం" కొరకు **SSR** ప్రకారముగా అంచనాలను తయారు చేయగా రూ.**40,76,000**/- వచ్చినది.

కావున "విజయవాడ నగరపాలక సంస్థ, వెహికల్ డిపో కార్యాలయంలో మొదటి అంతస్తు నిర్మాణం" కొరకు అగు అంచనా వ్యయం రూ.**40,76,000**/-, నగరపాలక సంస్థ, సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

**(**ఆర్. సి. వి1-101492/2020)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.1, తేది.28-06-2021 నందు వాయిదా వేయడమైనది.)***

3/31- ది.28-06-2021వ తేదీన గల తీర్మానము నెం.SCR No.SC/2020-2021/7 నందలి స్థాయీ సంఘం వారు వార్డు నెం.42 మరియు వార్డు నెం.21A నందు గల పోలీసు కమీషనరేట్ వారికి సంబంధించిన అసెస్మెంట్ లకు డ్రైనేజీ కనెక్షన్ యొక్క పూర్తి వివరాలు తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించినారు.

సదరు విషయముపై ది.23-07-2021 వ తేదీన గల నోటు నందు

1) అసెస్మెంట్ నెం.1073044455 -- కె.డి. రెస్ట్ హౌస్ (హోటల్) కు డ్రైనేజీ కనెక్షన్ లేదని,
2) అసెస్మెంట్ నెం.1073044135 -- కె.డి. రెస్ట్ హౌస్ కు డ్రైనేజీ కనెక్షన్ లేదని మరియు
3) అసెస్మెంట్ నెం.1073085738 పోలీస్ డార్మిటరి కు డ్రైనేజీ కనెక్షన్ ఉన్నదని, పన్ను విధించబడలేదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-2 గారు తెలిపినారు.

కావున ఈ విషయమును స్థాయీ సంఘం వారికి తెలుపుతూ మరియు Rc.AC.II/A5-121004/2020, తేది.12-02-2021 వ తేదీన గల పెనాల్టీ రద్దు గురించి ఆఫీసు సూచనపై నిర్ణయించుటకు గాను స్థాయీ సంఘం వారి ముందు ఉంచటమైనది.
(Rc.AC-2/A6-121004/2020)

4/32- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు నందు వాదించుటకు గాను, శ్రీ యం.మనోహర రెడ్డి, అడ్వకేట్ ను స్టాండింగ్ కౌన్సిల్ గా 3 సంవత్సరముల కాలమునకు నియమించుచూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.201 లా (జి) డిపార్టుమెంటు, తేది.02-08-2019లను రికార్డు చేసిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.20, తేది.11-09-2019ను మరియు విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన సర్వీస్ మేటర్స్ కోర్టు కేసులను వాదించుటకు గాను, శ్రీ డి. ఖాశిం సాహెబ్, అడ్వకేట్ ను స్టాండింగ్ కౌన్సిల్ గా 3 సంవత్సరముల కాలమునకు నియమించుచూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.266 లా (జి) డిపార్ట్మెంట్ తేది.01-10-2019లను రికార్డు చేసిన కౌన్సిల్ తీర్మానము నెం.80, తేది.21-12-2019 ను చదవడమైనది.

శ్రీ యం.మనోహర రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ వారు తేది.07-11-2019 గల లేఖలో రిట్ పిటీషన్స్, రిట్ అప్పీల్స్, సి.ఆర్.పి., సి.యం.యస్.ఏ లకు రూ.7,500/-ల చొప్పున, కంటెంప్ట్ కేసులకు రూ.15,000/- లు, బదిలీ చేసిన కేసులకు రూ.5,000/-లు, అడ్మిషన్ స్టేజీ నందు డిస్పోస్ అయిన కేసులకు రూ.7,500/- లు, కేవియట్ పేటిషన్ ఫైలు చేయుటకు రూ.5,000/- లు మరియు అప్పీల్ సూట్ లు, సెకండ్ అప్పీల్స్ కు అడ్వకేట్ ఫీజ్ రూల్స్ ప్రకారము చెల్లించవలసినదిగా కోరియున్నారు. అదేవిధముగా శ్రీ డి. ఖాశిం సాహెబ్, స్టాండింగ్ కౌన్సిల్ వారు కూడా ఫీజులు చెల్లించవలసినదిగా కోరియున్నారు.

అందుపై, క్రొత్త స్టాండింగ్ కౌన్సిల్స్ వారు కోరిన ప్రకారము ఫీజుల రేట్లు పెంచు విషయము నిర్ణయించు వరకు శ్రీ యం. బాలాజీ, గత స్టాండింగ్ కౌన్సిల్ గారికి చెల్లించిన ప్రకారము చెల్లించుటకు గాను ఆమోదించిన స్థాయి సంఘము వారి తీర్మానము నెం.2020-2021/116, తేది.19-12-2020 ను చదవడమైనది.

శ్రీ యం.మనోహర్ రెడ్డి మరియు శ్రీ డి.ఖాశిం సాహెబ్, స్టాండింగ్ కౌన్సిల్స్ వారు చార్జ్ తీసుకున్న నాటినుంచి ఈ దిగువ నమోదు చేసిన టేబుల్ నందు వారు కోరిన ప్రకారము ఫీజులను ఫిక్స్ చేసి మరియు ఇప్పటి వరకు చెల్లించిన వాటికి కూడా డిఫరెన్స్ అమౌంట్ లను చెల్లించవలసినదిగా పదే పదే కోరుచున్నారు.

| వరుస. నెం. | కేసుల వివరములు | స్టాండింగ్ కౌన్సిల్స్ వారు ప్రతిపాదించిన ఫీజు రూ. | స్థాయి సంఘము వారి తీర్మానము ప్రకారము గత స్టాండింగ్ కౌన్సిల్ వారికీ చెల్లించిన రూ. | డిఫరెన్స్ మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | గత స్టాండింగ్ కౌన్సిల్స్ వారి నుండి ట్రాన్స్ఫర్ అయిన కేసులకు | 5,000/- | 3,000/- | 2,000/- |
| 2 | చార్జ్ తీసుకొనిన నాటి నుండి క్రొత్త కేసులకు (రిట్ పిటీషన్స్, | 7,500/- | 5,000/- | 2,500/- |

| | | | | |
|---|---|---|---|---|
| | రిట్ అప్పీల్స్ , సి.ఆర్.పి., సి.యం.యస్.ఏ) | | | |
| 3 | అప్పీల్ సూట్ లు, సెకండ్ అప్పీల్స్ లకు | అడ్వకేట్ ఫీజు రూల్స్ ప్రకారము (సూట్ వాల్యు) | అడ్వకేట్ ఫీజు రూల్స్ ప్రకారము (సూట్ వాల్యు) | ---- |
| 4 | కంటెంప్ట్ కేసులకు | 15,000/- | 10,000/- | 5,000/- |
| 5 | అడ్మిషన్ స్టేజీ యందు డిస్పోస్ అయిన కేసులకు | 7,500/- | 5,000/- | 2,500/- |
| 6 | కేవియట్ పేటిషన్ ఫైలు చేయుటకు | 5,000/- | 2,000/- | 3,000/- |

కావున, శ్రీ యం. మనోహర రెడ్డి మరియు శ్రీ డి.ఖాశిం సాహెబ్, క్రొత్త స్టాండింగ్ కౌన్సిల్స్ హై కోర్టు వారు కోరిన ప్రకారము ఫీజుల రేట్లు పెంచుటకు గాను, గతములో చెల్లించిన బిల్లులకు సంబంధిచి డిఫరెన్స్ మొత్తములను కూడా చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(Rc.L3-100011/18)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.11, తేది.28-06-2021 నందు వాయిదా వేయడమైనది.)***

5/33- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పటమట సాయిబాబా టెంపుల్ రోడ్ నందు గల VMC షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.1,2,3,5,6,7,8,11,12 మరియు 14 షాపులను లీజుకు కేటాయించుటకు ది.20-01-2021న సాక్షి దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి ది.09-02-2021న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా షాపు నెం.2,5 మరియు 8లకు మాత్రమే టెండర్లు దాఖలు అయినవి. షాపుల వారీగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాప్ నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 2 (SC) | బండ్ల మహాలక్ష్మి | 3,66,768/- | **3,77,333/-** | 0 | 92,000/- | 325/- | హెచ్చు మొత్తము ఆఫర్ చేసినారు. |
| | | కర్ర రత్నాకర్ | 3,66,768/- | 3,66,768/- | 0 | 92,000/- | 325/- | |
| 2 | 8 (ST) | జగన్నాధం ప్రసాద్ | 3,66,768/- | **3,66,768/-** | 0 | 92,000/- | 325/- | సింగిల్ టెండరు |
| 3 | 5 (జనరల్) | దూది నాగబాబు | 3,66,768/- | **3,70,000/-** | 0 | 92,000/- | 10,188/- | సింగిల్ టెండరు |

టెండరుదారులు ఎవరునూ బహిరంగ వేలము నందు పాల్గొనుటకు నిరాకరించి యున్నారు. సీల్డ్ టెండర్లు పరిశీలించగా షాపు నెం.2 (SC)నకు శ్రీమతి బండ్ల మహాలక్ష్మి గారు మరియు శ్రీ కర్ర రత్నాకర్ గారు టెండర్లు దాఖలు చేయగా వారిలో శ్రీమతి బండ్ల మహాలక్ష్మి గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మొత్తము రూ.3,66,768/-లు వుండగా వారు గుడ్ విల్ గా రూ.3,77,333/-లు కోట్ చేసినారు.

ST కేటగిరి క్రింద గల షాపు నెం.8 (ST)నకు శ్రీ జగన్నాధం ప్రసాద్ గారు, సీల్డ్ టెండరు నందు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ.3,66,768/-లకు సమానముగా అనగా రూ.3,66,768/-లు కోట్ చేసినారు. మరియు జనరల్ కేటగిరి నందు షాపు నెం.5నకు శ్రీ దూది నాగబాబు గారు సీల్డ్ టెండరు నందు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ.3,66,768/-లు వుండగా వారు గుడ్ విల్ గా రూ.3,70,000/-లు ఆఫర్ చేసినారు.

కావున, షాపు నెం.2(SC)నకు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన శ్రీమతి బండ్ల మహాలక్ష్మి గారి టెండరును ఆమోదించుటకుగాను మరియు షాపు నెం.8 (ST) మరియు షాపు నెం.5 (జనరల్) లకు సింగిల్ టెండరుదారుల యొక్క టెండర్లను ఆమోదించు విషయములో నిర్ణయము తీసుకొనుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N5-110031/2020 – E.No.847528)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.19, తేది.28-06-2021 నందు వాయిదా వేయడమైనది.)***

6/34- ది.19-12-2020న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2020-2021/103ను చదవడమైనది. అందు VBM కాలేజీ వారు చెల్లించుచున్న అద్దెపై అనగా రూ.2,31,612/-లపై 33 1/3% చొప్పున పెంపు రూ.77,196/-లతో కలిపి రూ.3,08,808/-లు మరియు అమలులో గల GST @ 18% రూ.55,585/-లతో మరొక 3 సంవత్సరములు అనగా ది.01-11-2020 నుండి ది.31-10-2023 వరకు లీజును పొడిగించుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించినారు.

అందుపై, Rule-12 of Regulation of Receipts & Expenditure Rules, 1968 of AP Municipal Corporation Act, 1965 ప్రకారము మరియు G.O.Ms.No.56, MA&UD Department, dt.05-02-2011 ను అనుసరించి లీజు పొడిగింపు నిబంధనలు అనుసరించి తయారు చేయబడిన Calculation Sheet ప్రకారము ఈ క్రింది తెలిపిన వాటిలో ఏది ఎక్కువైతే ఆ మొత్తమును నెలసరి అద్దెగా మరియు అమలులో ఉన్న GST తో కలిపి చెల్లించవలసి యున్నది.

| | |
|---|---|
| ప్రస్తుత మార్కెట్ విలువపై 10%<br>(స్థలము మరియు కట్టడము యొక్క రేట్లు) | 8,92,373/- |
| మునుపటి అద్దెపై 33 1/3% పెంచగా వచ్చిన అద్దె<br>(అనగా రూ.2,31,612/-లపై 33 1/3% చొప్పున పెంపు రూ.77,196/-) | 3,08,808/- |
| సమీపంలో ఉన్న ఆస్తుల అద్దె ఏది ఎక్కువైతే అది | 3,40,865/- |

పై పట్టిక ప్రకారము హెచ్చు మొత్తముగా ఉన్న 10% మార్కెట్ విలువ రూ.8,92,373/- లు + GST 18% గా నిర్ణయించి వారి అంగీకారము తెలుపవలసినదిగా జారీ చేయబడిన నోటీసుపై ది.09-03-2021న గల లేఖ నందు 2009వ సంవత్సరము నుండి ఎటువంటి Deviations లేకుండా ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% చొప్పున అద్దె పెంచుతూ ఇప్పటివరకు లీజు కొనసాగించుట జరుగుతున్నదనియూ మరియు ప్రస్తుతము నెలకు చెల్లించుచున్న అద్దె మొత్తము రూ.2,31,612/-లపై నుండి రూ.8,92,373/-లకు పెంపుదలపై లీజుదారుని అంగీకారము కోరినందున, అంత పెంపుదల చెల్లించుట కష్టమనియూ, ప్రస్తుత కరోనా పరిస్థితులలో విద్యా సంస్థలు హెచ్చు మొత్తము అద్దె చెల్లించుచూ నిర్వహించుట చాలా కష్టముగా ఉన్నందున మరియు గతములో లాగా మునుపటి అద్దెపై 33 1/3% పెంపుదల పై లీజు కొనసాగించవలసినదిగా లేని యెడల విద్యా సంస్థ మూసివేయుట తప్ప వేరే గత్యంతరము లేదని తెలిపియున్నారు.

ప్రస్తుతము కౌన్సిల్ మాత్రమే ఏర్పడి, స్థాయీ సంఘము ఏర్పాటుకు కొంత సమయము పట్టే అవకాశము ఉన్నందున VBM కాలేజీ వారికి నెలసరి అద్దె పెంచు విషయమై కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-25410/2002 – E.No.357751)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.272, తేది.17-04-2021న వాయిదా వేయడమైనది.)***

***(ఈ అంశమును కౌన్సిల్ వారు తీర్మానము నెం.285, తేది.15-07-2021 నందు స్థాయీ సంఘము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.)***

7/35- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మొత్తము 64 నెంబర్లు శానిటరీ డివిజన్లు కలవు. ప్రతి నిత్యం సదరు శానిటరీ డివిజన్ల యందు పారిశుధ్య కార్యక్రమములు నిర్వహించుటకుగాను కన్సర్వేన్సీ సామాన్లులు అవసరము .కావున, ఈ క్రింది నపేర్కొనబడిన కన్సర్వేన్సీ సామాన్లు మూడు నెలలకు అనగా ఏప్రియల్-2021 నుండి జూన్-2021 వరకు అవసరమై యున్నవి.

**విజయవాడనగరపాలకసంస్థ - ప్రజారోగ్యశాఖ**
**2021-22 సం.లోఏప్రిల్2021 నుండిజూన్2021 వరకుఅవసరమగుపారిశుధ్యపనిముట్లవివరాలు**

| వరుస సంఖ్య | పి.హెచ్.ఆర్టికల్ పేరు | 3 నెలలకు అవసరమైన వాటి సంఖ్య | Unit rate | Total Price | GST Percentage | GST Value | Grand total (Approximately) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | కొబ్బరి ఈనెల చీపుళ్లు (కిలోలలో) | 19800 కిలోలు | 52 | 1029600 | 0 | 0 | 1029600 |
| 2 | సాఫ్ట్ బ్రూమ్స్ | 75 నెంబర్లు | 115 | 8625 | 18 | 1552.5 | 10177.5 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 3 | బాణా కర్రలు | 4950 నెంబర్లు | 47 | 232650 | 6 | 13959 | 246609 |
| 4 | పెద్ద కాలవ పారలు | 640 నెంబర్లు | 155 | 99200 | 18 | 17856 | 117056 |
| 5 | చిన్న కాలవ పారలు | 640 నెంబర్లు | 120 | 76800 | 18 | 13824 | 90624 |
| 6 | ఒంటి పన్ను దంతులు | 320 నెంబర్లు | 55 | 17600 | 18 | 3168 | 20768 |
| 7 | నాలుగు పళ్ళదంతులు | 640 నెంబర్లు | 155 | 99200 | 18 | 17856 | 117056 |
| 8 | ఇనుప రేకులు | 3300 నెంబర్లు | 55 | 181500 | 18 | 32670 | 214170 |
| 9 | కొడవళ్లు | 320 నెంబర్లు | 85 | 27200 | 0 | 0 | 27200 |
| 10 | గొడ్డళ్లు | 192 నెంబర్లు | 250 | 48000 | 0 | 0 | 48000 |
| 11 | పలుగులు (Tata Company) | 128 నెంబర్లు | 925 | 118400 | 0 | 0 | 118400 |
| 12 | ఇనుపగమేళాలు (ఒక కేజీ బరువు ఉన్నవి) | 100 నెంబర్లు | 145 | 14500 | 18 | 2610 | 17110 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 13 | చేతి పారలు (కర్రతో కలిపి) | 192 నెంబర్లు | 275 | 52800 | 0 | 0 | 52800 |
| 14 | నువాన్ (లీటర్లలో) | 30 లీటర్లు | 850 | 25500 | 18 | 4590 | 30090 |
| 15 | లైజాల్ (ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్) | 30 లీటర్లు | 185 | 5550 | 18 | 999 | 6549 |
| 16 | సెంటెడ్ ఫినాయిలు (లీటర్లలో) | 1500 లీటర్లు | 50 | 75000 | 18 | 13500 | 88500 |
| 17 | బ్లాక్ ఫినాయిలు (లీటర్లలో) | 150 లీటర్లు | 75 | 11250 | 18 | 2025 | 13275 |
| 18 | కలరా ఉండలు | 30 కిలోలు | 320 | 9600 | 18 | 1728 | 11328 |
| 19 | మట్కా కత్తులు | 192 నెంబర్లు | 275 | 52800 | 0 | 0 | 52800 |
| 20 | యాసిడ్ (టాయిలెట్స్ క్లీన్ చేయుటకు) (లీటర్లలో) | 150 లీటర్లు | 75 | 11250 | 18 | 2025 | 13275 |
| 21 | తాటాకు చాపలు | 120 నెంబర్లు | 375 | 45000 | 18 | 8100 | 53100 |
| 22 | పసుపు రంగు పి.పి.వో వెన్ సాక్ బ్యాగ్స్ | 3,768 నెంబర్లు | 27 | 101736 | 18 | 18312.48 | 120048.48 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 23 | ఎరుపురంగు పి.పి.వో పెన్ సాక్ బ్యాగ్స్ | 3768 నెంబర్లు | 27 | 101736 | 18 | 18312.48 | 120048.48 |
| 24 | నీలం రంగు పి.పి.వో పెన్ సాక్ బ్యాగ్స్ | 3768 నెంబర్లు | 27 | 101736 | 18 | 18312.48 | 120048.48 |
| 25 | ప్లాస్టిక్ విజిల్స్ | 3768 నెంబర్లు | 12 | 45216 | 18 | 8138.88 | 53354.88 |
| 26 | హ్యాండ్ గ్లౌజులు (జతలలో) | 11,247 జతలు | 48 | 539856 | 5 | 26992.8 | 566848.8 |
| 27 | రబ్బర్ గ్లౌజులు (జతలలో) | 150 జతలు | 88 | 13200 | 18 | 2376 | 15576 |
| 28 | మౌత్ మాస్కులు | 11247 నెంబర్లు | 24 | 269928 | 5 | 13496.4 | 283424.4 |
| 29 | గంబూట్లు (జతలలో) | 150 జతలు | 570 | 85500 | 18 | 15390 | 100890 |
| 30 | రేడియం కలర్ రిఫ్లెక్టివ్ జాకెట్స్ (VMC లోగోతో) | 3749 నెంబర్లు | 145 | 543605 | 5 | 27180.25 | 570785.25 |
| **Grand total** | | | | **4044538** | | **284974.27** | **4329512.27** |

కావున, సదరు పైన పేర్కొనబడిన కన్సర్వేన్సీ సామాన్లు ఈ-ప్రొక్యూర్ మెంటు టెండర్లు పిలిచి కొనుగోలు చేయుటకుగాను మరియు అందులకు అగు వ్యయము షుమారుగా రూ.43.30 లక్షలు మంజూరు చేయవలసినదిగా మరియు సదరు వ్యయమును 2021-2022 బడ్జెట్ అంచనాలు కన్సర్వేన్సీ సామాన్లు కొనుగోలు చేయు పద్దు నుండి ఖర్చుచేయుటకుగాను స్థాయి సంఘము వారి

ఆమోదము కొరకు ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. మరియు కోవిడ్-19 అత్యవసర పరిస్థితి రీత్యా టెండర్లు పిలుచుటకు తీసుకున్న చర్య ర్యాటిపై చేయవలసినదిగా కోరటమైనది.
(Rc.F1-103962/2021)

8/36- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **NTR** సెల్లార్ & **NTR-AMC** మధ్య రోడ్ కు ఒక ప్రక్క గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు యిచ్చుటకుగాను ది.**10-06-2021**న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.**29-06-2021**న సాయంత్రం గం.**4.00** లకు ఎస్టేట్ ఆఫీసరు గారి ఆధ్వర్యములో టెండరు కమిటీ సభ్యుల సమక్షములో వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది. సదరు టెండర్లు నందు పాటదారులు కోట్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస అప్ సెట్ విలువ రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | కె. సాంబశివరావు | 46,62,003/- | -- | 46,62,004/- | 11,65,501/- |
| 2 | M/s. హోమ్ లైఫ్ సర్వీసెస్ | 46,62,003/- | 60,10,000/- | 47,87,877/- | 11,65,501/- |
| 3 | గుడిశేవ శివరామ్ | 46,62,003/- | 60,15,000/- | 50,11,999/- | 11,66,000/- |

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము శ్రీ గుడిశేవ శివరామ్ గారు రూ.**60,15,000/-**లు కోట్ చేసినందున హెచ్చు పాటదారునిగా గుర్తించడమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము నగరపాలక సంస్థ నిర్ణయించిన కనీస గుడ్ విల్ మొత్తములో **25%** అనగా రూ.**11,66,000/-**లు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు. మిగిలిన లీజు మొత్తము మరియు అమలులో ఉన్న పన్నులతో కలిపి టెండరు నిబంధనల ప్రకారము చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు లీజుకు యిచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-109915/2021 – E.No.889899)

9/37- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కె.బి.ఎన్. కమర్షియల్ కాంప్లెక్స్ నందు ప్రస్తుతము ఖాళీగా వున్న 2 షాపులను టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా లీజుకు ఇచ్చుటకు గాను **A.P. Receipt and Expenditure Rules, 1968** నందలి **Rule-12(1)(h)(2)** నందు నిర్దేశించిన ప్రకారము లీజు అప్ సెట్ వాల్యూను ఈ క్రింది తెలిపిన విధముగా లెక్కించడమైనది.

| Shop No. | Extent | 10% of the current market value for Sq.ft Rs. | Prevailing rent in the vicinity for Sq.ft. Rs. | Total Rent proposed for fixation being the highest among 10% of current market value and prevailing rent in the vicinity Rs. | Goodwill proposed as per C.R.No.**17**, dt.22-06-2020 fixing the Non-Refundable Deposit amount equal to 36 months rent Rs. |
|---|---|---|---|---|---|
| 6A | 66 Sq.ft. | 93.76 | 90.90 | 6,200/- | 2,23,600 |
| 9A | 135 Sq.ft. | 93.76 | 90.90 | 12,700/- | 4,57,200 |

పై పట్టికలో తెలిపిన విధముగా సదరు మార్కెట్ ప్రాంతము నందు కొనసాగుచున్న అద్దె కంటే రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు **01-08-2020** నుండి అమలు చేయుచున్న మార్కెట్ వాల్యూలో **10%** గా లెక్కించిన మొత్తము హెచ్చుగా ఉన్నందున, మార్కెట్ వాల్యూ ప్రకారము లెక్కించగా వచ్చిన మొత్తమును అద్దెగా నిర్ణయిస్తూ, కౌన్సిల్ వారి తీర్మానము **No.17, dt.22-06-2020** ప్రకారము **36** నెలల అద్దెను గుడ్ విల్ అప్ సెట్ వాల్యూగా నిర్ణయించి ఖాళీగా వున్న**2** షాపులకు టెండర్-కమ్-ఓపెన్ ఆక్షన్ నిర్వహించుటకు గాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N1-110539/2021)

10/38- గౌరవనీయులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస్, ఎండోమెంట్ మినిస్టర్ మరియు గౌరవనీయులు విజయవాడ నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారితో పాటు ఉన్నత అధికారులు 47 వ డివిజన్ మరియు 46 వ డివిజన్ నందు జరిపిన వార్డ్ పర్యటన నందు కె.ఎల్ రావు పార్క్ రోడ్డు గోతులు ఉన్నందున కె. ఎల్ రావు పార్క్ నుండి కె.టి రోడ్డు వరకు మరియు వి.యం.సి కాలనీ లో గల కనకదుర్గ ఆలయం వద్ద పాడైన రోడ్డు భాగములకు సి.సి రోడ్డు పనులకు అంచనాలు వేసి పనిని చేపట్టి పూర్తి చేయవలసిందిగా కోరియున్నారు.

కావున, పై వారి ఆదేశముల మేరకు "ఇంప్రూవ్మెంట్స్ టు కె. ఎల్ రావు పార్క్ రోడ్డు ఫ్రమ్ కె.టి రోడ్డు టు పార్క్ నగర్ ఇన్ **46** వ డివిజన్ ఇన్ సర్కిల్-**1** ఏరియా" **2020-21** ఎస్.ఎస్.ఆర్. ప్రకారము **35.30** లక్షలకు అంచనాలు తయారు చేయటమైనది.

సదరు ప్రతిపాదించిన సిమెంట్ రోడ్డు:

1) పొడవు 70.00 మీటర్లు X వెడల్పు 6.00 మీటర్లు

2) పొడవు 110.00 మీటర్లు X వెడల్పు 7.00 మీటర్లు

3) పొడవు 40.00 X వెడల్పు 6.00 మీటర్లు

మొత్తము పొడవు 220.00 మీటర్లు

4) రోడ్డుకు ఇరువైపులా మార్జిన్లకు 1.5 మీటర్లు వెడల్పుతో పేవర్స్ బ్లాక్స్ ఏర్పాటు

5) రెండు క్రాస్ కల్వర్ట్ లను ఎత్తు పెంచుట మరియు సైడు కాలువలు బాటమ్ ఎత్తు చేయుట

సదరు ఖర్చును అనగా రూ.**35.30** లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు పెట్టుటకు గాను మరియు పాలనాపరమైన ఆమోదము కొరకు స్టాండిగ్ కమిటీ వారి ముందు వుంచడమైనది.

(Rc.E6-111500/2021)

11/39- విజయవాడ నగరపాలక సంస్థలో నూతనముగా డిప్యూటీ మేయర్ గారు ఎన్నిక అయినారు. నగరపాలక సంస్థ పరిధిలో గల 64 డివిజన్ల పర్యవేక్షణ మరియు కార్యాలయానికి హాజరు కావడంలో భాగముగా వాహనమును కేటాయించమని డిప్యూటీ మేయర్ గారు కోరియున్నారు. కావున గతములో డిప్యూటీ మేయర్ గారికి వాహనమును అద్దె ప్రాతిపదికన కేటాయించటమైనది. ఆ విధముగా, ప్రస్తుత డిప్యూటీ మేయర్ గారికి వాహనమును అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు మరియు అందుకు ఒక సంవత్సర కాలమునకు అగు ఖర్చును ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| **Sl. No.** | **Description** | **Qty** | **Rate per Vehicle** | **Amount** |
|---|---|---|---|---|
| | Hiring of 1 No. Car on hire basis to Deputy Mayor's (2) for official work i.e., monitoring around the city and to attend the office. The cost including the hiring charges, Diesel, lubricants, repairs and salary of drivers etc., and the vehicle should be covered 2500 km per month. | 12 Months | 35,000/ | 8,40,000/- |
| | **TOTAL** | | | **8,40,000/-** |

కావున ఒక సంవత్సర కాలమునకు డిప్యూటీ మేయర్ గారికి అద్దె ప్రాతిపదికన వాహనమును ఏర్పాటు చేయుటకు అగు వ్యయము రూ.8,40,000/-లను నగరపాలక సంస్థ, సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు గాను వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.వి1–109927/2021)

12/40- కౌన్సిల్ వారి తీర్మానము నెం.110/2020-21, తేది.10-02-2021ను చదవడమైనది.

కేంద్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు మరియు ఆదేశములు ప్రకారము ప్రతి సంవత్సరము నగరములో స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమములు నిర్వహించబడుచున్నవి. 2020-2021వ సంవత్సరమునకు స్వచ్ఛ సర్వేక్షణకు సంబంధించిన పనులు అనగా పారిశుద్ధ్యము, చెత్త విభజన, ప్లాస్టిక్ నిషేధము మున్నగు కార్యక్రమములు నిర్వహించబడుచున్నవి.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 64 శానిటరీ డివిజనుల యందు స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమములో భాగముగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వరించుటకుగాను 300 మంది ఒప్పంద కార్మికులను ఈ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా టెండర్లు పిలిచి కాంట్రాక్టరునకు అప్పగించుటకుగాను మరియు సదరు పారిశుద్ధ్య పనులు 60 రోజుల పాటు, 64 శానిటరీ డివిజనులలో నిర్వహించుటకు అందులకు అగు వ్యయము రూ.72,00,000/- (60 రోజులు x రూ.400 x 300 మంది వర్కర్లు) మంజూరు చేయుచూ సదరు వ్యయమును స్వచ్ఛ సర్వేక్షణ నిధుల నుండి ఖర్చు చేయుటకుగాను కౌన్సిల్ వారి తీర్మానము నెం.110/2020-21, తేది.10-02-2021 నందు ఆమోధించియున్నారు.

ఇంజనీరింగ్ శాఖ వారు ఈ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా టెండర్లు పిలిచి సదరు కాంట్రాక్టు పనిని శ్రీమతి జి.ఉమా, కాంట్రాక్టర్ నకు 30 రోజుల పాటు, 300 మంది పారిశుద్ధ్య కార్మికులను సరఫరా చేయవలసినదిగా వర్క్ ఆర్డర్ ఇవ్వడము జరిగినది. శ్రీమతి జి.ఉమా, కాంట్రాక్టర్, 300 మంది పారిశుద్ధ్య కార్మికులను ది.05-03-2021 నుండి ది.03-04-2021 వరకు 30 రోజుల పాటు స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమములు నిర్వహించుటకు గాను సరఫరా చేయడము జరిగినది. కానీ, స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమములు నందు నిధులు లేనందున సదరు ఖర్చును కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయబడి యున్నది. సదరు కాంట్రాక్టునకు రూ.29,54,989/-లు కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుట జరిగినది. సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్ధీకరించవలసినదిగా (ర్యాటిఫై) చేయవలసినదిగా స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(F1-101671/2021)

13/41- స్థాయి సంఘం వారి తీర్మానం నెం.14/2020-2021, తేది.28-06-2021 ను చదవడమైనది. విజయవాడ నగర పాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడుపబడుచున్న ఆయుర్వేదిక్ మరియు యునానీ ఆసుపత్రుల యందు పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్లు 11 మంది యొక్క సేవలు మరియొక సంవత్సరము పాటు అనగా ది.1-4-2021 నుండి 31-3-2022 వరకు పొడిగించుటకు గాను సదరు అంశమును స్థాయి సంఘం వారి ముందుంచగా, స్థాయి సంఘం వారి తీర్మానం నెం.14/2020-2021, తేది.28-06-2021 నందు పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో దుర్గాపురం, విద్యాధరపురం, అజిత్ సింగ్ నగర్, క్రొత్తపేట, హనుమాన్ పేట, సీతన్నపేట, రాజరాజేశ్వరి పేట, లబ్బీపేట, కృష్ణ లంక, రాజీవ్ నగర్ మరియు లంబాడి పేట మున్నగు ఏరియాలలో ఆయుర్వేదిక్ ఆసుపత్రులు కలవు. సదరు ఆసుపత్రుల యందు ప్రజలకు ఉచితంగా వైద్య సదుపాయం కల్పించడం జరుగుచున్నది. సదరు ఆసుపత్రుల యందు డాక్టర్లు కాంట్రాక్టు పద్ధతిపై పని చేయడం జరుగుచున్నది. నగర ప్రజలకు వైద్య సేవలు ఉచితంగా అందించుటకు గాను, సదరు కాంట్రాక్టు డాక్టర్లు యొక్క సేవలు అత్యవసరమైనందున ప్రతి సంవత్సరము స్థాయి సంఘం వారి అనుమతితో కాంట్రాక్టు కాల పరిమితిని పొడిగించడం జరుగుచున్నది.

స్థాయి సంఘం వారి తెర్మానము నెం.27, తేది.15.6.2020 ప్రకారము సదరు 11 మంది అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్ల యొక్క ఒక సంవత్సరము కాల పరిమితి ది.31.3.2021 నాటికి ముగిసి యున్నది. ది.1-4-2021 నుండి 31.3.2022 వరకు మరియొక సంవత్సరము పాటు కాంట్రాక్టు కాల పరిమితి పొడిగించవలసియున్నది.

విజయవాడ నగర పాలక సంస్దకు ఎన్నికలు మరియు కోవిడ్-19, 2వ వేవ్ కారణంగా సదరు కాల పరిమితి ది.1-4-2021 నుండి పొడిగించియుండలేదు మరియు వారికి వేతనములు 4/2021 నుండి 6/2021 వరకు 3 నెలలుకు గాను రూ.12,24,300/- చెల్లించడం జరిగినది.

కావున, ప్రస్తుతము పనిచేయుచున్న 11 మంది అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్ల యొక్క సర్వీసులను మరియొక సంవత్సరము పాటు అనగా ది.1-4-2021 నుండి ది.31-3-2022 వరకు పొడిగించుటకు గాను మరియు వేతనముల క్రింద అవసరమగు వ్యయం రూ.48,97,200/-లను 2021-2022 సంవత్సరము బడ్జెట్ లో కాంట్రాక్టు మెడికల్ సిబ్బంది వేతనము క్రింద చూపబడిన మొత్తము రూ.1,00,00,000 (210-10-11) కోటి రూపాయల నుండి చెల్లించుటకుగాను మరియు 4/21 నుండి 6/21 వరకు వేతనములు చెల్లించుట జరిగినది. కావున, సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్దీకరించవలసినదిగా స్థాయి సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్1-157960/2016)

14/42- విజయవాడ నగర పాలక సంస్థ ప్రజారోగ్య శాఖ నందు 3274 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లు (డ్వాక్వా మరియు సి.యం.ఇ.పై) పారిశుద్ధ్య పనులు నిర్వహణ నిమిత్తం పనిచేయుచున్నారు. అందులో 229 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లను నగరంలోని 6 మలేరియా డివిజన్లకు కేటాయించడమైనది.

అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు వేతనము రూ.12,000/-లతో పాటుగా అదనముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు జి.ఓ. యం.యస్. నెం.233, తేది.26-08-2019 ప్రకారం రాష్ట్రములోని అందరూ అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య

కార్మికులకు నెలకు రూ.6,000/- చొప్పున వృత్తి ఆరోగ్య అలెవెన్సు (OHA) క్రింద చెల్లించుట జరుగుచున్నది.

విజయవాడ నగర పాలక సంస్థ నందలి మలేరియా విభాగంలోని 6 డివిజన్లలలో పని చేయుచున్న 229 మంది వర్కర్లకు గాను 132 మంది వర్కర్ల యొక్క వివరములు APCOS పోర్టల్ నందు పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా నమోదు కాబడినవి. మిగిలిన 97 వర్కర్లకు NON PH వర్కర్లుగా నమోదు అయినందున వారికి వృత్తి ఆరోగ్య ఇన్సూరెన్సు జులై-2020 నుండి చెల్లించడంలేదు.

కావున, సదరు మలేరియా విభాగంలో పనిచేయుచున్న 97 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు వృత్తి ఆరోగ్య అలెవెన్సు చెల్లించవలెనన్నా APCOS వెబ్ సైట్ నందు NON PH వర్కర్లకు బదులుగా పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా మార్పు చేయవలసియున్నది. కావున, ఆ విధముగా మార్పు చేయుటకు గాను ది డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఆఫ్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ వారికి లేఖ వ్రాయుటకు గాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్15-113014/2015)

15/43- విజయవాడ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించిన అన్ని విధి విధానములు ప్రభుత్వము వారు ఏర్పాటు చేసిన కంప్యూటీకరణ ద్వారా ఆన్ లైన్ విధానమును అవలంబించవలసి వున్నది. సదరు ఆన్ లైన్ యాప్ లలో ప్రస్తుతము టౌన్ ప్లానింగ్ కు సంబంధించి రోడ్డు విస్తరణల ప్రాజెక్టులు, ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అమలుకాబడుచున్న బిల్డింగ్ పీనలైజేషన్, ఎల్.ఆర్.ఎస్. స్కీం లు మరియు ప్రకటనల పన్నుల ప్రక్రియ మొదలగు అంశముల సమాచారము ప్రభుత్వ ఆన్ లైన్ విధానము నందు కంప్యూటీకరణ చేయుట మరియు సమాచారమును ప్రభుత్వానికి తెలియపరచుటకు గాను నిర్దేశిత ఫార్మేట్ ప్రకారం రిపోర్టులు తయారు చేయవలసివున్నందున అవసరములకు తగినట్లుగా ప్రస్తుత సిబ్బందితో పాటు అర్హతలు మరియు అనుభవజ్ఞులను టెండర్ పద్ధతిన ఇంజనీరింగ్ సెక్షన్ వారి ద్వారా ఈ క్రింది ఏజన్సీకి ఖరారు చేయబడి తేది.01-02-2021 నుండి 31-07-2021 వరకు టెక్నికల్ సిబ్బందిని వినియోగించుట కొరకు కమీషనరు గారు ఉత్తర్వులు ఇచ్చుట జరిగినది.

| *ఏజన్సీ వివరములు* | *టెక్నికల్ సిబ్బంది వివరములు* | *సిబ్బంది వినియోగ సంఖ్య* | *శాంక్షన్ అయిన వేతనము రూ.* |
|---|---|---|---|
| M/s. స్నేహం ఏజన్సీస్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.205, హోటల్ డి, పాతూరు జంక్షన్, తాడేపల్లి విలేజి. | DCE తో పాటు ఆటో కాడ్ నిపుణులు | 2 | రోజుకు రూ. 750/- చొప్పున |
| | SVEEP కార్యకలాపాల నిపుణులు | 1 | నెలకు రూ.30,000/- |

| | | | |
|---|---|---|---|
| టెండర్ ఖరారు లెటరు నెంబరు: ఆర్.సి.ఇ3-104521/2020, తేది: 07-04-2021 | డేటా ఎంట్రీ ఆపరేటర్లు | 3 | రూ.15,000/- ల చొప్పున నెలకు |

పై టెక్నికల్ సిబ్బందిలో ప్రస్తుత ప్రభుత్వ ఆన్ లైన్ యాప్ ల నందు విధులు నిర్వహించుట కొరకు DCE తో పాటు ఆటో కాడ్ నిపుణులు-1, డేటా ఎంట్రీ ఆపరేటర్లు-3 కు మొత్తం 4 వ్యక్తులకి మాత్రమే ఏజన్సీ ద్వారా వేతనములు చెల్లించుట జరుగుచున్నది.

కావున విధులు నిర్వహించుచున్న పై తెలిపిన సిబ్బందికి M/s. స్నేహం ఏజన్సీస్ (OPC) ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.205, హోటల్ డి, పాతూరు జంక్షన్, తాడేపల్లి విలేజి వారి ద్వారా ఫిబ్రవరి, 2021 నుండి జున్, 2021 వరకు చెల్లించిన వేతనములు పై ర్యాటిఫికేషన్ కొరకు మరియు జులై, 2021 నెల వేతనములను చెల్లించుట కొరకు గౌరవ స్థాయీ సంఘము వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి4-104521/2020)

16/44- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము మరియు 4 చుట్టుప్రక్కల ప్రదేశములు నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు యిచ్చుటకుగాను ది.10-06-2021న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.29-06-2021న సాయంత్రం గం.4.00 లకు ఎస్టేట్ ఆఫీసరు గారి ఆధ్వర్యములో టెండరు కమిటీ సభ్యుల సమక్షములో వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది. సదరు టెండర్లు నందు పాటదారులు కోట్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

| వ.నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస అప్ సెట్ విలువ రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | మడతల కృష్ణారెడ్డి, సెల్ నెం. 8374740599 | 92,63,703/- | 93,00,000/- | 92,64,000/- | 23,90,926/- |
| 2 | M/s.హోమ్ లైఫ్ సర్వీసెస్, M/p.పి.ఎ.వి.సుబ్బారావు సెల్ నెం. 9246475324 | 92,63,703/- | -- | 92,64,900/- | -- |
| 3 | యస్.శివరామిరెడ్డి, సెల్ నెం. 9849691146 | 92,63,703/- | -- | 92,63,800/- | -- |

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము శ్రీ మడతల కృష్ణారెడ్డి గారు బహిరంగ వేలము నందు రూ.93,00,000/-లు కోట్ చేసినందున హెచ్చు పాటదారునిగా గుర్తించడమైనది. మిగిలిన

ఇద్దరు టెండరుదారులు EMD మొత్తము చెల్లించనందున సదరు టెండరుదారులను బహిరంగవేలమునకు అనుమతించబడలేదు. టెండరు కమిటీ వారి ఆమోదము పొందిన ఒక్క టెండరుదారుడు ఆఫర్ చేసిన మొత్తము నగరపాలక సంస్థ నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ.92,63,703/-లు కంటే రూ.36,297/-లు అధికముగా కోట్ చేసినందున మరియు టెండరు నిబంధనల ప్రకారము నగరపాలక సంస్థ నిర్ణయించిన కనీస గుడ్ విల్ మొత్తములో 25% అనగా రూ.23,90,926/-లు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు. మిగిలిన లీజు మొత్తము మరియు అమలులో ఉన్న పన్నులతో కలిపి టెండరు నిబంధనల ప్రకారము చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు లీజుకు యిచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109914/2021 – E.No.890434)

17/45- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు నెంబరు.8, అస్సెస్ మెంట్ నెం. 107335869 గల ఆస్థి M/s. Lingamaneni Estates & Projects Pvt.Ltd., వారికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ నందు పార్కింగ్ స్థలమునకు పన్ను విధించినందున ఫీజు వసూలు చేసెడివారమనియు, ది.01-11-2019 నుండి పార్కింగ్ ఫీజు వసూలు చేయుటలేదనియు, సదరు ఆస్థి పన్ను నుండి పార్కింగ్ స్థలమునకు విధించిన పన్ను మినహాయింపు చేయవలసినదిగా అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు అర్జీపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి సదరు ఆస్తినకు పార్కింగ్ ప్రదేశమునకు విధించిన పన్నును రూ.2,32,026/- లను మినహాయించుటకు, మరియు భవిష్యత్తులో నిబంధనను ఉల్లంఘించి పార్కింగ్ ఫీజు వసూళ్ళు చేసినట్లు కనుగొనిన యెడల రెండింతల ఆస్థి పన్నును అపరాధ రుసుముగా విధించు రీతిన స్థాయి సంఘము వారి తీర్మానము నెంబరు 94, Dt.12-02-2020 నందు ఆమోదించినారు. సదరు తీర్మానము ప్రకారము M/s. Lingamaneni Estates & Projects Pvt.Ltd., వారికి ది.24.02.2020 న ఎండార్స్మెంట్ యివ్వటమైనది.

M/s. Lingamaneni Estates & Projects Pvt.Ltd., వార్డు నెంబరు.8, Assessment No.1073135869 గల ఆస్థికి ఉచిత పార్కింగ్ సౌకర్యము కల్పించుచున్నందున సదరు పార్కింగ్ ప్రదేశమునకు పన్ను రూ.2,32,026/- లను వారి యొక్క పన్ను మొత్తము నికర పన్ను రూ.13,56,997/-ల నుండి మినహాయించుటకు రెవిన్యూ Modules నందు మార్పు చేయవలసినదిగా కోరుతూ Director of Municipal Administraton వారికి లేఖ పంపగా మునిసిపల్ చట్టము నందు పార్కింగ్ ఫీజు మినహాయించుటకు ఏ విధమైన నియమము లేదని వారి లేఖ నెంబర్ Lr. Roc No.14034/158/2021 – K Section, Dt. 08.06.2021 నందు తెలియచేసియున్నారు.

కనుక స్థాయి సంఘము వారి తీర్మానము నెంబరు 94, Dt.12-02-2020 ను సవరించుటకు, మరియు ది.24.02.2020 నాటి ఈ కార్యాలయము ఎండార్స్మెంట్ రద్దు పరుచుటకును, మరియు సదరు విషయము M/s. Lingamaneni Estates & Projects Pvt.Ltd., వారికి తెలియపరుచుటకు స్థాయి సంఘము ఆమోదము కొరకు వారి ముందుంచిన తీర్మానమును చదవటమైనది.

(Rc.A12-138103/2019)

18/46- విజయవాడ నగరపాలక సంస్థ యందు 42 సీనియర్ అసిస్టెంట్ పోస్టులు శాంక్షన్ కాబడియున్నవి. 2021 సంవత్సరమునకుగాను ఖాళీ అయిన సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయుటకుగాను

ఫీడరు క్యాటగిరీ అయిన జూనియర్ అసిస్టెంట్ / టైపిస్ట్ క్యాడరు నుండి ప్యానలును తయారు చేయవలసియున్నది.

2020వ సంవత్సరమునకు కౌన్సిల్ రిజల్యూషన్ నెం.116, Dt.12-02-2020 ఆమోదించబడిన ప్యానల్ ది.12-02-2021వ తేదితో ముగిసినది.

సదరు ఖాళీ అయిన సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయుటకుగాను ఫీడరు క్యాటగిరీ అయిన జూనియర్ అసిస్టెంట్ / టైపిస్ట్ క్యాడరు సీనియారిటీ లిస్టును నోటిసు బోర్డు నందు ఉంచి ఎవరికైన అభ్యంతరములు ఉన్నయెడల 7 రోజులలో తెలుపవలసినదిగా కోరగా, ఎవ్వరి నుండి అభ్యంతరములు వచ్చియుండనందున సదరు సీనియారిటీ లిస్టును ది.01-08-2021న ధృవీకరించడమైనది.

2021-2022 ప్యానల్ సంవత్సరము నందు ఈ క్రింది తెలిపిన **ప్రస్తుత ఖాళీలు-9** మరియు భవిష్యతులో ఏర్పడు **ఖాళీలు-9 వెరసి-18** ఖాళీలు ఏర్పడు అవకాశము కలదు.

| **Clear vacancies in Senior Assistant post as on 05-08-2021** | | | **Future Vacancies in Sr.Asst. Post upto 31-12-2022** | | |
|---|---|---|---|---|---|
| M John Prasad | Promoted as Supdt. | 1 | A. Ram Mohan | 31-01-2022 | 1 |
| V.Prabhavathi | Promoted as Supdt. | 1 | A.Prasada Rao | 31-01-2022 | 1 |
| K.Sarada Rani | Promoted as Supdt. | 1 | V. Lakshmi Narayana | 31-05-2022 | 1 |
| | | | B.Naga Mani | 30-06-2022 | 1 |
| | | **3** | | | 4 |
| **Clear vacancies in Supdt. Post** | | | **Future Vacancies in Supdt. Post** | | |
| NVDV Prasad | Retired on 31-12-2020 | 1 | GSS Susan | 30-04-2022 | 1 |
| KV Ramana, Supt. | Expired on 29-04-2020. | 1 | | | |
| P.Satyanarayana | Retired on 31-05-2021 | 1 | | | |
| B.Roj, Supdt. | Retired on 31-07-2021 | 1 | | | |
| | | 4 | | | 1 |
| **Clear vacancy in Addl. Accountant** | | | **Future Vacancies in R.O. Accountant. Post** | | |
| Smt P.Kalyani | Retired on 30-04-2021 | 1 | NVS Prasad | 31-03-2022 | 1 |
| | | | M.Raj Kumar | 31-03-2022 | 1 |
| | | 1 | | | **2** |
| **Clear vacancy in AC Post** | | | **Future Vacancies in ACs** | | |
| Smt. A.Naga Kumari | Retired on 30-04-2021 | 1 | I Vijayalakshmi | 31-12-2021 | 1 |
| | | | Ch.Anasuya Devi | 31-03-2022 | 1 |
| **Total clear vacancies** | | **9** | **Total future vacancies** | | **9** |

ఎ.పి.సబార్డినేట్ సర్వీసు రూలు, 1996 నందలి రూలు-6(b) ననుసరించి పోస్టులు భర్తీ చేయునప్పుడు ప్రస్తుతము ఉన్న ఖాళీలు, రాబోవు ఖాళీలను పరిగణనలోనికి తీసుకొని వాటికి 10% అదనముగా భవిష్యత్తులో ఏర్పడబోవు ఖాళీలను కూడా పరిగణనలోనికి తీసుకొనవలసియున్నది.

అందుపై, ఫీడర్ కేటగిరి అయిన జూనియర్ అసిస్టెంట్ / టైపిస్ట్ క్యాడర్ లో గల ఈ క్రింది తెలిపిన 36 మంది అభ్యర్ధులతో గల 2021 సంవత్సర ప్యానల్ ను తయారు చేయడమైనది.

| Sl. No. | Name | Designation | Date of Birth | Caste | Educational Qualifications | Whether passed L.B.E. Test or not | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| 1 | D.Vasantha Lakshmi | Typist | 25.07.64 | OC | Intermediate | Passed | **Not eligible** for promotion due to not having Degree qualification. |
| 2 | B.Fathima Rani | JA | 14.07.69 | SC | Intermediate | 45yrs crossed | |
| 3 | A.Venkateswara Rao | JA | 10.06.64 | OC | Intermediate | Passed Accounts Test Paper-II | |
| 4 | S.Durga Prasad Rao | JA | 04.09.63 | SC | Intermediate | 45yrs crossed | |
| 5 | J.D.V.Prasad | JA | 01.07.75 | BC-D | BA | Passed | **ELIGIBLE.** |
| 6 | O.Srinivasa Rao | JA | 10.06.66 | BC-D | B.Com | Passed | **ELIGIBLE** |
| 7 | E.N.M.Annapurna | JA | 04.02.64 | OC | Intermediate | Passed | **Not eligible** for promotion due to not having Degree qualification. |
| 8 | M.Syam Surendra Babu | JA | 17.04.81 | BC-C | BA | Passed | **ELIGIBLE** |
| 9 | G.Ajay Kumar | JA | 22.05.72 | SC | Intermediate | Passed | **Not eligible** for promotion due to not having Degree qualification. |
| 10 | A.Usha Rani | JA | 01.12.75 | OC | B.Com | Passed | **ELIGIBLE** |
| 11 | V.V.Roja Ramani | JA | 12.05.69 | BC-D | B.A | Passed | **ELIGIBLE** |
| 12 | Ch.Srinivasa Rao | Typist | 13.04.75 | BC-B | MCA | Passed | **ELIGIBLE** |
| 13 | G.Prakash Sagar | JA | 04.08.80 | BC-D | Intermediate | Passed | **Not eligible** for promotion due to not having Degree qualification. |
| 14 | S.V.S.Chalam | JA | 06.06.62 | SC | B.Com | 45yrs crossed | Charges are pending on mis behavour and deley in processing of PRC bills 2 1/2 years |
| 15 | B.Anantha Lakshmi | JA | 04.08.64 | OC | BA, MA | Passed | **ELIGIBLE** |
| 16 | P.Surya Prakasa Rao | JA | 15.08.76 | BC-D | B.A | Passed | **ELIGIBLE** |
| 17 | K.Visalakshmi | Typist | 28.08.1970 | BC-D | BA | Not Passed | **ELIGIBLE** |
| 18 | T.Srinivasa Rao | JA | 25.04.1964 | BC-D | Intermediate +Draughtsmen civil. | Not Passed | **Not eligible** for promotion due to not having Degree qualification. |
| 19 | Kosuru Srinivasa Rao | JA | 15.08.1965 | BC-B | Intermediate | Passed Accounts Test Paper-II only | Disciplinary proceedings pending. **Not Eligible** |
| 20 | B.V.S.Aravinda | JA | 24.03.1968 | BC-D | Intermediate | Not Passed | **Not eligible** for promotion due to not having Degree qualification. |
| 21 | I.Jagadeeswara Prasad | JA | 22.08.1984 | SC | B.Com | Not Passed | **Not eligible** for promotion due to not qualified the Departmental Test. |
| Sl. No. | Name | Designation | Date of Birth | Caste | Educational Qualifications | Whether passed L.B.E. Test or not | Remarks |
| 22 | T.Veerendra Prasad | JA | 21.12.1988 | BC-B | B.Com | Not Passed | **Not eligible** for promotion due to not qualified the Departmental Test. |
| 23 | PVN Murali Krishna | JA | 01.12.1971 | OC | M.Sc | Passed | **ELIGIBLE** |
| 24 | B.Lakshmana Rao | JA | 01.11.1967 | ST | MA | Passed | **ELIGIBLE** |
| 25 | A.V.Prasada Rao | JA | 01.08.1962 | BC-D | B.Com | Passed | **ELIGIBLE** |
| 26 | Ch.V.Mohan | JA | 08.03.1974 | BC-A | BA | Passed | **ELIGIBLE** |
| 27 | K.Esther Rani | JA | 19.12.1964 | BC-C | MA | Not Passed | Disciplinary proceedings pending. |
| 28 | D.Sambaiah | JA | 10.07.1967 | ST | Intermediate | Passed | **Not eligible** for promotion due to not having Degree qualification. |
| 29 | I.Madhu Jagan Mohan Rao | JA | 06.01.1975 | BC-A | BA | Not Passed | 45 years crossed & **ELIGIBLE** |
| 30 | V.Srininvas | JA | 04.03.1973 | OC | MA | Passed | **ELIGIBLE** |
| 31 | T.Sambasiva Rao | JA | 10.04.1972 | BC-D | Intermediate | Passed | **Not eligible** for promotion due to not having Degree qualification. |
| 32 | B.Govinda Rao | JA | 16.06.1973 | SC Relli | MA | Passed | **ELIGIBLE** |
| 33 | S.Naga Durga Devi | Typist | 10.01.1963 | OC Brahmin | Intermediate | Not Passed | **Not eligible** for promotion due to |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | not having Degree qualification. |
| 34 | G.V. Nirmala Kumari | Typist | 12.01.1977 | SC | BA | Passed | **ELIGIBLE** |
| 35 | Y.Kalpana Dutt | JA | 22.08.1963 | OC | Intermediate | Not Passed | **Not eligible** for promotion due to not having Degree qualification. |
| 36 | O.Durga Prasad | Typist | 15.02.1984 | BC-D | BA | Passed | **ELIGIBLE** |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్ధుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నదని మరియు ఆ విధముగా మంజూరు చేయబడిన 42 సీనియర్ అసిస్టెంట్ల పోస్టులకుగాను 6 పోస్టులకు SC సామజిక వర్గ అభ్యర్ధులు మరియు 3 పోస్టులకు ST సామాజిక వర్గ అభ్యర్ధి ఉండవలసియున్నదని, ప్రస్తుతము SC అభ్యర్ధులు ఏడుగురు, ST అభ్యర్ధులు ఇద్దరు మరియు పి.హెచ్.సి అభ్యర్ధి ఒకరు కలరు. కావున అడక్వసీ పూర్తి అయినది.

ప్రభుత్వము వారు Memo No. F-MAU01-MUNA/517/2019-D/2019, MA & UD (D) Department, ది.10-07-2000వ సంవత్సరములో ఇచ్చిన వివరణ ప్రకారము పైన పేర్కొనబడిన సీనియారిటీ లిస్టు నందు డిగ్రీ పూర్తి చేయని వారు సీనియర్ అసిస్టెంట్ పదోన్నతికి అర్హులు కారు. అందువలన ది.02-06-2014 నుండి అనగా ప్రత్యేకాంధ్రప్రదేశ్ ఏర్పడిన తెదీ నుండి డిగ్రీ అర్హత లేని రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్ -2, సూపరింటెండెంట్లు-4 మరియు సీనియర్ అసిస్టెంట్లు-10 వెరసి-16మంది యొక్క పదోన్నతులను పునర్విచారణ చేసి నిలుపుదల చేయడమైనది. మరియు ది.06-12-2020న ఈ కార్యాలయము వారి లేఖ ద్వారా ప్రభుత్వము వారిని తదుపరి ఉత్తర్వులు కోరడమైనది. ఏ విధమైన ఉత్తర్వులు వచ్చియుండలేదు.

పైన పేర్కొనబడిన సీనియారిటీ లిస్టు నందు డిగ్రీ అర్హత లేనివారిని మరియు డిపార్ట్మెంటల్ టెస్ట్-146, 148 ఉత్తీర్ణత పొందనివారు సీనియర్ అసిస్టెంట్ పదోన్నతికి అర్హులు కారు.

సెక్షన్ 137 (5) (i) లోని HMC Act 1955, G.O. 1368 M.A., dt. 28-12-1981 మరియు ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్.నెం.366, యం.ఎ.అండ్ యు.డి.డిపార్టుమెంటు, తేది:17-04-1982 ప్రకారము సీనియర్ అసిస్టెంట్ మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో నియమించుటకు స్టాండింగ్ కమిటీ వారికి అధికారము కలదు.

కావున, పైన పేర్కొనబడిన 36 మందితో కూడిన జాబితాలోని జూనియర్ అసిస్టెంట్లు మరియు టైపిస్ట్ ల జనరల్ ప్యానల్ ది.01-09-2021 నుండి అమలులోనికి వచ్చు విధముగా ఆమోదించుట కొరకు మరియు సదరు ఖాళీలను భర్తీ చేయుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(ఆర్.సి.సి1-41594/04 E.No.10756).

1**9/47**- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-02-2021 నుండి ది.31-07-2021వ తేదీతో ముగియు కాలమునకు

జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘు ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘు సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

## ది.07-08-2021 శనివారం సాయంత్రం గం.04-00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

***

20/48 - విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో గల వినాయక థియేటర్ నుండి రామవరప్పాడు రింగ్ వరకు గల జాతీయ రహదారికి తూర్పు మరియు పడమర వైపు గల గ్రీన్ బెల్ట్ మరియు సెంట్రల్ మీడియన్ లో గల మొక్కలను మరియు పచ్చదనమును పరిరక్షించుట మరియు వాటి నిర్వహణ చేపట్టవలసి యున్నది. ప్రస్తుత కాంట్రాక్ట్ కాలపరిమితి ది.08-07-2021నకు ముగుయుచున్నందున, తదుపరి 6 నెలలకు ఈ క్రింద వాటి నిర్వహణ కోసం అంచనాలు తయారు చేయగా పన్నులతో కలిపి రూ.29.40 లక్షలు వచ్చియున్నది.

**హెడ్జ్ / ష్రబ్ నిర్వహణ :**

జాతీయ రహదారి వెంబడి పడమర వైపు సెంటిని హాస్పిటల్ నుండి రామవరప్పాడు రింగ్ వరకు 1890 చ. మీటర్లు, జాతీయ రహదారికి తూర్పు వైపు బ్యాంక్ కాలనీ రోడ్డు నుండి రామవరప్పాడు రింగ్ వరకు 575 చ. మీటర్లు మరియు బెంజ్ సర్కిల్ నుండి రామవరప్పాడు వరకు గల సెంట్రల్ మీడియన్ లో 4070 చ. మీటర్లు.

**లాన్ / పచ్చిక నిర్వహణ :**

సెంటిని హాస్పిటల్ నుండి రామవరప్పాడు రింగ్ వరకు 9950 చ. మీటర్లు, జాతీయ రహదారికి తూర్పు వైపు బ్యాంక్ కాలనీ రోడ్డు నుండి రామవరప్పాడు రింగ్ వరకు 10490 చ. మీటర్లు.

సదరు పనిని నిర్వహించుటకు గాను తయారు చేయబడిన అంచనా విలువ మొత్తము రూ.29.40 లక్షలు మరియు ఈ మొత్తమును నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను చేయబడిన ప్రతిపాదనను స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు వుంచడమైనది.

(Rc.E3-PD-III(Parks)-107218/2021)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయర్ గారికి,
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది.**07-08-2021

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.07-08-2021 శనివారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.07-08-2021 శనివారం సాయంత్రం గం.4.00 లకు జరిగిన**

**స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/29 | ధృవీకరించడమైనది. |
| 2/30 | ఆమోదించడమైనది. |
| 3/31 | డ్రైనేజ్ ఛార్జీలు వసూలు చేయనందుకు సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 4/32 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 5/33 | ఆమోదించడమైనది. |
| 6/34 | అద్దె పెంపు విషయముపై పున: పరిశీలించి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 7/35 | ఆమోదిస్తూ ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేయడమైనది. |
| 8/36 | వాయిదా వేయడమైనది |
| 9/37 | ఆమోదించడమైనది. |
| 10/38 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 11/39 | ఆమోదించడమైనది. |
| 12/40 | ఆమోదిస్తూ ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేయడమైనది. |
| 13/41 | వాయిదా వేయడమైనది |
| 14/42 | ఆమోదించడమైనది. |
| 15/43 | ఆమోదించడమైనది. |
| 16/44 | ఆమోదించడమైనది. |
| 17/45 | వాయిదా వేయడమైనది. |
| 18/46 | ఆమోదించడమైనది. |
| 19/47 | రికార్డుచేయడమైనది. |
| 20/48 | ఆమోదించడమైనది. |

సం./- రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.